మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 72
పేజీలు : 3


మంగళవారం 30 సెప్టెంబర్, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## టీ మీడియాకు 10వ వసంత శుభాకాంక్షలు

### మండల పంచాయతీ అధికారి గౌరి రమేష్



**టీ మీడియా, సెప్టెంబర్ 29,గంగాధర :**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం పంచాయతీ అధికారి గౌరి రమేష్, టీ మీడియా తో మాట్లాడుతూ. పదవ వసంతం పూర్తి చేసుకున్న టీ మీడియా నిజాన్ని నిర్భయంగా తెలియ జేస్తూ ప్రజలకు, అధికారులకు రాజకీయ నాయకులకు సరైన సమాచారాం సకాలంలో అందజెస్తున్న పత్రిక మరియు ఛానల్ కు యాజమాన్యానికి సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు.

# మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

## అక్టోబర్ 9న తొలిదశ నోటిఫికేషన్

## 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ

## రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ





**టీ మీడియా, సెప్టెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్?ను ఎస్?ఈసీ (రాష్ట్ర ఎన్నికల సంఘం) ప్రకటించింది. సోమవారం మీడియా సమావేశంలో వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషనర్? రాణికుముదిని వెల్లడించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. మొత్తం ఈ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఐదు దశల్లో జరగుతుందని రాణికుముదిని తెలిపారు. 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. 31 జిల్లాల్లో 565 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్?ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్షణం నుంచే ఎన్నికల నిబంధనలు అమలులోకి వస్తాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు

### ఎంపీటీసీ, జడ్పీటీసీ, పంచాయతీ

ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు సంబంధించి అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని రాణికుముదిని తెలిపారు. అక్టోబర్? 23న తొలి విడత, 27వ తేదీన మలి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించి తొలి విడత అక్టోబర్? 31న, రెండో విడత పోలింగ్ నవంబర్? 4వ తేదీన, మూడో విడత నవంబర్? 8వ తేదీన నిర్వహిస్తామన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం అదే రోజు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపడతామని వివరించారు. నవంబర్? 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని రాణికుముదిని వివరించారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఫలితాలు వెల్లడిస్తామన్నారు. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్?ఈసీ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 1.12 లక్షల పోలింగ్ స్టేషన్లను గుర్తించామన్నారు. రిజర్వేషన్లకు సంబంధించి ఆదివారం సాయంత్రమే గెజిట్లు విడుదల చేసినట్లుగా వివరించారు. అన్ని జిల్లాలు, మండలాల్లో రిజర్వేషన్ల ఖరారు జరిగిందన్నారు.

### ఎన్నికల ముఖ్యమైన తేదీలివే

మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహణ, రెండువిడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహణ, అక్టోబర్9 నుంచిఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడతనామినేషన్లు, అక్టోబర్13 నుంచిఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు రెండో విడతనామినేషన్లు, అక్టోబర్23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడతపోలింగ్, అక్టోబర్27న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల రెండో విడతపోలింగ్, నవంబర్11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు



విడతలవారీ పోలింగు వివరములు

| క్రమ.సం. | ఎన్నికల కార్యక్రమము | మండల / జిల్లా ప్రజా పరిషత్ సాధారణ ఎన్నికలు, 2025 మొదటి విడత | రెండవ విడత | గ్రామ పంచాయత ఎన్నికలు, 2025 మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|---|---|---|---|
| 1 | (ఎ) రిటర్నింగు అధికారిచే ఎన్నికల నోటీసును జారీ చేయవలసిన తేది | 09.10.2025 (గురువారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 13.10.2025(సోమవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 17.10.2025 (శుక్రవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 21.10.2025(మంగళవారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | 25.10.2025 (శనివారము) (ఉ.10.30 గం. నుండి సా.5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) |
| | (బి) రిటర్నింగు అధికారిచే గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శించవలసిన తేది | 09.10.2025 (గురువారము) | 13.10.2025(సోమవారము) | 17.10.2025(శుక్రవారము) | 21.10.2025(మంగళవారము) | 25.10.2025 (శనివారము) |
| 2 | నామినేషన్లను దాఖలు చేయుటకు ఆఖరి తేది | 11.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు) | 15.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల వరకు) | 19.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) | 23.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల వరకు) | 27.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 3 | నామినేషన్ల పరిశీలన | 12.10.2025(ఆదివారము) (సా: 5:00 గం.ల వరకు) | 16.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల వరకు) | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల వరకు) | 24.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల వరకు) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల వరకు) |
| 4 | చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా | 12.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 16.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 20.10.2025(సోమవారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 24.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల తర్వాత) | 28.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల తర్వాత) |
| 5 | అప్పీళ్ళకు చివరి తేది | 13.10.2025 (సోమవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 17.10.2025 (శుక్రవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 21.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల వరకు.) | 25.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల వరకు.) | 29.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల వరకు.) |
| 6 | అప్పీళ్ళ పరిష్కరణకు చివరి తేది | 14.10.2025(మంగళవారము) (సా: 5:00 గం.ల లోపు) | 18.10.2025 (శనివారము) (సా: 5:00 గం.ల లోపు) | 22.10.2025 (బుధవారము) (సా: 5:00 గం.ల లోపు) | 26.10.2025 (ఆదివారము) (సా: 5:00 గం.ల లోపు) | 30.10.2025 (గురువారము) (సా: 5:00 గం.ల లోపు) |
| 7 | అభ్యర్థిత్వము ఉపసంహరణకు చివరి తేది | 15.10.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల లోపు) | 19.10.2025 (ఆదివారము) (మ: 3:00 గం.ల లోపు) | 23.10.2025 (గురువారము) (మ: 3:00 గం.ల లోపు) | 27.10.2025 (సోమవారము) (మ: 3:00 గం.ల లోపు) | 31.10.2025 (శుక్రవారము) (మ: 3:00 గం.ల లోపు) |
| 8 | పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయు తేది | 15.10.2025 (బుధవారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 19.10.2025 (ఆదివారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 23.10.2025 (గురువారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 27.10.2025 (సోమవారము) (మ: 3:00 గం.ల తర్వాత) | 31.10.2025 (శుక్రవారము) (మ: 3:00 గం.ల తర్వాత) |
| 9 | పోలింగు నిర్వహించబడు తేది | 23.10.2025 (గురువారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 27.10.2025(సోమవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 5:00 గం.ల వరకు) | 31.10.2025 (శుక్రవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 04.11.2025 (మంగళవారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) | 08.11.2025 (శనివారము) (ఉ: 7:00 గం.ల నుండి మ: 1:00 గం.ల వరకు) |
| 10 | ఓట్ల లెక్కింపు జరుపు తేది | 11.11.2025(మంగళవారము) (ఉ: 8:00 గం.ల నుండి) | 11.11.2025(మంగళవారము) (ఉ: 8:00 గం.ల నుండి) | 31.10.2025 (శుక్రవారము) (మ: 2:00 గం.ల నుండి) | 04.11.2025(మంగళవారము) (మ: 2:00 గం.ల నుండి) | 08.11.2025 (శనివారము) (మ: 2:00 గం.ల నుండి) |

### మూడు విడతల్లోపంచాయతీ

అక్టోబర్ 17న సర్పంచ్ ఎన్నికలకు తొలి విడత నోటిఫికేషన్ జారీ,అక్టోబర్ 17 నుంచి 19 వరకు తొలి విడత నామినేషన్ల స్వీకరణ, సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 31న తొలి విడత పోలింగ్, ఫలితాలు, సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్.రెండో విడతలో అక్టోబర్ 21న నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ.నవంబర్ 4న రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు పోలింగ్, ఫలితాలు.మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 25న నోటిఫికేషన్. మూడో విడతలో అక్టోబర్ 25 నుంచి 27 వరకు నామినేషన్ల స్వీకరణ. మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు నవంబర్ 8న పోలింగ్, ఫలితాలు.



## దుర్గమ్మకు ప్రభుత్వ పట్టు వస్త్రాలు

- భక్తులకు మరిన్ని సౌకర్యాలు
- సీఎం చంద్రబాబు..

**టి మీడియా, సెప్టెంబర్, 29,ఎన్టీఆర్ బ్యూరో :**
ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.
సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

### ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని

మిగతా 2లో..

## పాత భవనాలే లక్ష్యం

### బల్దియా సిబ్బంది వసూళ్ల పర్వం

2లో..

## బల ప్రదర్శన వల్ల తొక్కిసలాట

- విజయ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



**టీ మీడియా, సెప్టెంబర్ 29,కరూర్ :**
ప్రముఖ తమిళ నటుడు, టీవీకే అధినేత విజయ్?పై పోలీసుల ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు. అందులో విజయ్?? ఉద్దేశపూర్వకంగా తన రాజకీయ శక్తిని ప్రదర్శించారని, అందుకే కరూర్?లో తొక్కిసలాట జరిగిందని పేర్కొన్నారు.
విజయ్? ఉదయం 9 గంటలకు ప్రారంభించాల్సిన ర్యాలీని 11 గంటలకు ప్రారంభించారు. వాస్తవానికి ఆయన కరూర్? ఏరియాకు సాయంత్రం 5 గంటలకు రావాల్సి ఉంది. కానీ రాత్రి 7 గంటలకు వచ్చారు. ఈ విధంగా ఆయన నాలుగు గంటలు ఆలస్యంగా వచ్చారు. తన రాజకీయ బలాన్ని చాటుకోవడానికి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారు. మరోవైపు టీవీకే కేవలం 10వేల మంది తమ సభకు వస్తారని పేర్కొంది. ఆ మేరకే పోలీసుల అనుమతి తీసుకుంది. కానీ ఆయన సభకు ఆలస్యంగా వచ్చి, ప్రజల్లో అనవసరమైన అంచనాలు పెంచారు. దీనితో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. ఇదే తొక్కిసలాటకు కారణం అయ్యింది" అని తమిళనాడు పోలీసులు తమ ఎఫ్?ఐఆర్?లో పేర్కొన్నారు.


### పోలీసుల హెచ్చరికలు పట్టించుకోలేదు

"విజయ్ ప్రయాణిస్తున్న బస్సు షెడ్యూల్?లోని అనేక స్టాప్?ల వద్ద ఆగింది. నిజానికి ఇలా రోడ్?షో చేయడానికి అనుమతి తీసుకోలేదు. నటుడు, పుదుచ్చేరి మాజీ ఎమ్మెల్యే ఎన్? బస్సీ ఆనంద్ సహా టీవీకే నాయకులు- జన సమూహానికి అందించాల్సిన ఆహారం, నీరు, సౌకర్యాల కొరత గురించి చేసిన హెచ్చరికలను పట్టించుకోలేదు. విజయ్? వెళ్తున్న బస్సు ఒక ప్రణాళిక లేకుండా ఎక్కడబడితే అక్కడ ఆగడంతో ట్రాఫిక్?కు తీవ్ర అంతరాయం కలిగింది.మరోవైపు జనాలను నియంత్రించడానికి, తొక్కిసలాట లాంటి విపత్తులను నివారించడానికి పోలీసులు

మిగతా 3లో..

## బిహార్‌లో కాంగ్రెస్ దూకుడు

- 80 స్థానాలకు అభ్యర్థులు ఖరారు
- సీట్ల సర్దుబాటు కోసం ఆర్జేడీపై ఒత్తిడి



**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఢిల్లీ బ్యూరో:**
మరికొద్ది రోజుల్లో బిహార్?లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్?లో ఇప్పటికే ఎన్నికల హీట్ మొదలైంది. 1990వ దశకం నుంచి అక్కడి రాజకీయ పటంలో కనిపించకుండా పోయిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ పట్టు సాధించేందుకు యత్నిస్తోంది. పూర్వ వైభవాన్ని తిరిగి సాధించేందుకు శ్రమిస్తోంది. అగ్రనేతల యాత్రలతో ఓటర్లకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో దిల్లీలో సమావేశమైన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. బీహార్?లోని 80 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ఖరారు చేసింది. దీంతో హస్తం పార్టీ మహాఘట్ బంధన్?లోని ప్రధాన పార్టీ అయిన ఆర్జేడీపై ఒత్తిడిని పెంచే ప్రయత్నం చేస్తోంది.

### ఇంకా తేలని సీట్ల పంచాయతీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలో మరికొది రోజుల్లో వెలువడనుంది. అయితే ఇంకా మహాఘట్ బంధన్ మధ్య ఇంకా సీట్ల సర్దుబాటు కుదరలేదు. ఏ పార్టీ ఎన్ని సీట్లలో బరిలో ఉంటుందో తేలలేదు. అసెంబ్లీ ఎన్నికలు నోటిఫికేషన్ రావడానికి తక్కువ సమయమే ఉండడంతో మహాఘట్ బంధన్?లోని అన్ని పార్టీలు సీట్ల సర్దుబాటును త్వరగా పూర్తి చేయాలని కోరుకుంటున్నాయి. సీట్ల పంపకాల విషయంలో మహాఘట్ బంధన్?లోని పలు పార్టీల్లో అసంతృప్తి నెలకొంది. అయితే కూటమి మధ్య సీట్ల సర్దుబాటు కుదరకముందే కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసింది. దిల్లీలో జరిగిన పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ తరఫున బిహార్?లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసింది. అలాగే ఈ అభ్యర్థులపై స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది.

### ఆ స్థానాల్లో పోటీ చేయకూడదని నిర్ణయం

దిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అజయ్ మాకెన్, బిహార్ ఇన్?ఛార్జ్ కృష్ణ, బిహార్ పీసీసీ చీఫ్ రాజేశ్ రామ్, శాసనసభా పార్టీ నాయకుడు డాక్టర్ షకీల్ అహ్మద్, మదన్ మోహన్ ఝా తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ 75- 80 సీట్లను ఎంపిక చేసి, ప్రతి సీటుకు ముగ్గురు అభ్యర్థులను ప్రతిపాదించింది. ఏ అభ్యర్థి ఏ స్థానానికి బలమైన అభ్యర్థి అవుతారనే దానిపై కూడా విస్తృత ఏకాభిప్రాయం కుదిరింది. ఈసారి మహాఘట్ బంధన్ ఎప్పుడూ గెలవని స్థానాల్లో పోటీ చేయకూడదని హస్తం పార్టీ నిర్ణయించింది.

### ఆర్జేడీపై ఒత్తిడికి యత్నం

కాంగ్రెస్ తాజా నిర్ణయంతో సీట్ల పంపకాల ఒప్పందం కోసం ఆర్జేడీపై ఒత్తిడి పెంచింది. త్వరగా కూటమి మధ్య సీట్ల సర్దుబాటు జరగాలని హస్తం పార్టీ కోరుకుంటోంది. ఒకవేళ మరీ ఆలస్యమైతే తమ సొంత అభ్యర్థులను ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈసారి మహాఘట్ బంధన్?లో అనేక కొత్త పార్టీలు చేరుతున్నాయి. పశుపతి పరాస్, ముఖేశ్ సాహ్నీ, ఐపీ గుప్తా పార్టీలు కూటమికి చేరువయ్యాయి. తత్ఫలితంగా ఈ పార్టీల కోసం మహాఘట్ బంధన్?లోని కొన్ని పార్టీలు సీట్లను త్యాగం చేయాల్సి ఉంటుంది. మెరుగైన స్ట్రైక్ రేట్ కారణంగా సీపీఐ(ఎంఎల్) సీట్ల సంఖ్య కూడా ఈసారి పెరగొచ్చు. ఆ పార్టీకి గత ఎన్నికల కంటే ఐదు సీట్లు పెరిగి 25- 27 సీట్లు దక్కొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### ఆర్జేడీ, కాంగ్రెస్ సీట్లు తగ్గే అవకాశం!

2020 ఎన్నికలలో ఆర్జేడీ 144 సీట్లలో పోటీ చేసింది. కానీ త్వరలో జరగబోయే శాసనసభ పోరులో ఆర్జేడీ సుమారు 130 సీట్లలో తమ అభ్యర్థులను బరిలో దింపడానికి సిద్ధమవుతోంది. కాంగ్రెస్ పార్టీకి 60 సీట్లు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో హస్తం పార్టీ 70 స్థానాల్లో పోటీ చేయగా, ఈసారి 10 సీట్లను కోల్పోవచ్చు. అయితే తమకు 70 సీట్ల కంటే తక్కువ కేటాయిస్తే అంగీకరించబోమని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ముఖేశ్ సాహ్నీ నేతృత్వంలో వికాస్?శీల్ ఇన్సాన్ పార్టీ 14-15 సీట్లు, సీపీఐ 10 సీట్లు, సీపీఎం 6 సీట్లు దక్కించుకునే అవకాశం ఉంది. పశుపతి పరాస్ పార్టీ 2-3 సీట్లు, ఐపీ గుప్తా పార్టీ రెండు సీట్లు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి.అభ్యర్థులను ఖరారు చేసి ఆర్జేడీని కాంగ్రెస్ ఒత్తిడిలోకి నెడుతోందని సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ విశ్లేషకుడు అశోక్ మిశ్రా అన్నారు. పూర్వ వైభవాన్ని తిరిగి సాధించడానికి హస్తం పార్టీ ప్రయత్నిస్తోందని తెలిపారు. అందువల్ల, గత ఎన్నికల్లో మాదిరిగా సీట్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్?ను ఈసారి ఆర్జేడీ ఒత్తిడి చేయలేదన్నారు. ఈసారి సీట్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడబోదని, తాము గెలిచే సీట్లను కోరుతుందన్నారు. "సీట్ షేరింగ్ ఒప్పందాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రీయ జనతాదళ్?పై ఒత్తిడి తెస్తోంది. లేకుంటే వారు ఏకపక్ష నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది" అని అశోక్ మిశ్ర పేర్కొన్నారు.



## సింగపూర్‌లో బతుకమ్మ సంబరాలు

- 3000 మందితో వేడుకలు

**టీ మీడియా, సెప్టెంబర్ 29,ఢిల్లీ బ్యూరో :**
తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ (టీసీఎస్?ఎస్)? ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు స్థానిక సంబవాంగ్ పార్క్?లో సెప్టెంబర్ 27, శనివారం రోజున అత్యంత కోలాహలంగా జరిగాయి. ప్రత్యేక బతుకమ్మ సాంప్రదాయ పాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరు ఆటపాటలతో ఎంతో హుషారుగా ఈ వేడుకలు నిర్వహించారు.

**సుమారు 3000 మందితో బతుకమ్మ**

భారత్? నుంచి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు బంధువులు ఈ వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సంబరాల్లో సింగపూర్ స్థానికులతో పాటు

మిగతా 3లో..

## ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధం

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**టీ మీడియా, సెప్టెంబర్ 29, హైదరాబాద్ బ్యూరో :**
స్థానిక సంస్థల ఎన్నికలు ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఏ ఎన్నికలు వచ్చినా, పార్టీ వాటిని ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉంటుందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే గల్లీ ఎన్నికైనా, దిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్?కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

**రోడ్లను కూడా కనీసం నిర్వహించలేకపోతున్నారు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేత ప్రదీప్ చౌదరి తెలంగాణ భవన్?లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్?లో చేరారు. ప్రజలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మర్చిపోయారని అనుకుంటోందన్న ఆయన కానీ 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు మర్చిపోలేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తు చేసేందుకు బీఆర్ఎస్ 'బాకీ కార్డులను' తీసుకొచ్చిందని, వాటిని ఇంటింటికీ తీసుకుపోతే కాంగ్రెస్ పాలనలో అవే బ్రహ్మాస్త్రం అవుతాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం,

మిగతా 3లో..

# పాత భవనాలే లక్ష్యం

- బల్దియా సిబ్బంది వసూళ్ల పర్వం

**టి మీడియా, సెప్టెంబర్, 29, హైదరాబాద్ బ్యూరో :**
సున్నా విస్తీర్ణం, సున్నా ఆస్తిపన్ను, రాయితీ కింద రూ.101 పన్ను చెల్లించే భవనాలు ఇలా 3 కేటగిరీల్లోని ఇళ్లు బల్దియాలోని పలువురు అవినీతి అధికారులకు లక్ష్యంగా మారుతున్నాయి. బల్దియా చట్టంలోని సెక్షన్-213 కింద కొందరు ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు(టీఐ), బిల్ కలెక్టర్లు(బీసీ) పెద్దయెత్తున తాఖీదులిస్తున్నాయి. నోటీసులతో యజమానులను భయాందోళనకు గురిచేస్తున్నారు. కొలతలు, జరిమానాల పేరుతో ఆస్తిపన్ను అంచనాలను భారీగా పెంచడం, తక్కువ పన్ను విధిస్తామంటూ వసూళ్లకు పాల్పడటమనేది అలవాటుగా మారింది.



**పాతబస్తీలోనే ఇంటికి రూ.లక్షన్నర**
చార్మినార్ జోన్ పరిధిలోని సంతోష్‌నగర్ ప్రాంతంలో ఓ పాత ఇంటికి ట్యాక్స్? ఇన్?స్పెక్టర్(టీఐ) ఇమ్మాన్యుయేల్ మూణ్నెల్ల క్రితం నోటీసిచ్చారు. ప్రస్తుత విస్తీర్ణం ప్రకారం దీనిని సవరించాల్సి ఉందన్నారు. మూడేళ్లకు రూ.1.5 లక్షలు ఇవ్వాలని భయపెట్టడంతో యజమాని ఆ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించారు. అనంతరం రెండు నెలలైనా సదరు టీఐ స్పందించలేదు. దీంతో విసిగి వేసారిపోయిన బాధితుడు కమిషనర్ ఆర్వీ.కర్ణన్‌కు ఫిర్యాదు చేయడంతో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ హుటాహుటిన రూ.26 వేల ట్యాక్స్? చెల్లించినట్లుగా యజమానికి రసీదు పంపారు. మిగిలిన నగదు గురించి వివరణ లేకపోవడంతో కమిషనర్ విచారణ చేపట్టి ఇమ్మాన్యుయేల్‌పై సస్పెన్షన్ వేటు వేశారు.

**ఇతర జోన్లలోనూ**
ఇటీవల చందానగర్ సర్కిల్ పౌరసేవా కేంద్రంలో పని చేసే ఓ ఉద్యోగిని ఆస్తిపన్ను మదింపునకు పౌరులు చెల్లించిన రూ.56 లక్షలు దారి మళ్లించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. అదే జోన్‌లో భారీగా ఖాళీ స్థలాలకు సంబంధించి ఇంటినంబర్లూ జారీ అయ్యాయి. శేరిలింగంపల్లి ఎల్బీనగర్, కూకట్‌పల్లి జోన్లలోనూ ఇదే తరహాలో దందా కొనసాగుతోంది.

**పాత భవనాలపై గురి**
గ్రేటర్ పరిధిలో మొత్తం 25లక్షల భవనాలుండగా ఆస్తిపన్ను పరిధిలో ఉన్నవి 20 లక్షలే. అయ్యప్ప సొసైటీ, గోకుల్‌ఫ్లాట్స్ వంటి నోటరీ పేపర్లతో చలామణి అవుతోన్న కాలనీలు అనేకం. రూ.100 లోపు పన్ను చెల్లిస్తున్న 20 వేల భవనాలు, తప్పుడు వినియోగపత్రాలున్న వ్యాపార కేంద్రాలు 2లక్షల మేర ఉన్నాయని ఓ అంచనా. అలాంటి వాటన్నింటినీ బల్దియా సిబ్బంది మామూళ్ల కోసం ఉపయోగించుకుంటున్నారని ఆరోపణలున్నాయి.

**త్వరలో వాట్సప్?లోనూ ఆస్తిపన్ను చెల్లించొచ్చు**
సామాజిక మాధ్యమాల్లో సమాచారాన్ని పంచుకోవడమే కాదు, ఆస్తిపన్ను కూడా కట్టొచ్చు. పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్) సోషల్ మీడియా వాట్సప్ యాప్ సేవలను ఉపయోగించుకోవాలని నిర్ణయించింది. వాట్సప్‌లోనే ప్రాపర్టీ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్సు ఫీజు చెల్లించే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఆసక్తి గల సంస్థలు ప్రతిపాదనలు సమర్పించాలని బల్దియా కొద్ది రోజుల క్రితం ఈఓఐ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్) ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

**ప్రత్యేకతలు ఏంటంటే**
ఏటా రూ.2 వేల కోట్ల ఆస్తిపన్ను వసూలవుతుండగా సగం ఆన్‌లైన్ విధానంలో చెల్లింపుల ద్వారానే అకౌంట్?కు చేరుతోంది. ప్రస్తుతం గూగుల్‌పే, మైజీహెచ్ఎంసీ మొబైల్ యాప్, పేటీఎం, ఇతర యూపీఐ యాప్‌ల ద్వారా, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్?ల ద్వారా ప్రజలు పన్నులను చెల్లిస్తున్నారు. ఆస్తిపన్ను(ప్రాపర్టీ ట్యాక్స్) బకాయి ఎంత ఉంది. ఏ తేదీలోపు చెల్లించాలి? ఓటీపీ, ఇతరత్రా ఎస్ఎంఎస్‌లది కీలక పాత్ర. పన్నులకు సంబంధించి ఏటా నగరవాసులకు జీహెచ్ఎంసీ 20 లక్షల ఎస్సెమ్మెస్‌లను(మెసేజ్?లు) పంపిస్తుంది. ప్రతి 1000 ఎస్ఎంఎస్‌లకు గాను రూ.52 ఖర్చు చేస్తోంది. వాట్సప్‌లో బిజినెస్ అకౌంట్? తెరిచి ప్రాపర్టీ ట్యాక్స్?, ట్రేడ్ లైసెన్సు ఫీజులను వసూలు చేస్తే ఎస్ఎంఎస్‌లకు అయ్యే ఖర్చు ఆదా అవుతుందని జీహెచ్?ఎంసీ భావిస్తోంది.



## ఇండోర్ స్టేడియంలో బతుకమ్మ సంబరాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 29, మేడ్చల్:**
బతుకమ్మ సంబరాల్లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్ నాయక్ , సోమవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగు బతుకమ్మ సంబరాల కోసం మున్సిపాలిటీ నుండి మూడు బస్సులలో మహిళా పొదుపు సంఘాల సభ్యులను కార్యక్రమానికి పంపించడం జరిగింది పంపించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెప్మా సీ వో మంజుల, మహిళా ఆర్పీలు, మహిళా పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.


# కానిస్టేబుల్ లక్ష్య సాధన

- ఆత్మవిశ్వాసమే బలంఅంటున్న ప్రవళిక

**టీ మీడియా,సెప్టెంబర్ 29,రామగుండం క్రైమ్:**
కుటుంబ ప్రస్తావన:మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఆమెకు తండ్రి ముత్యాల హుస్సేన్,తల్లి పద్మ,చెల్లి ముత్యాల లక్ష్మీ ప్రసన్న ప్రస్తుతం కరీంనగర్ జిల్లా,వీణవంక మండలం, కనపర్తి గ్రామంలో నివసిస్తున్నారువారి తండ్రి క్షౌరవృత్తి , వ్యవసాయం పనిచేస్తూ,వారి తల్లి టైలరింగ్ ద్వారా కుటుంబానికి ఆదాయం సమకూరు స్తూజీవనంసాగిస్తున్నారు.



**విద్యాభ్యాసం :** కరీంనగర్లో బీ.టెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో కళాశాల టాపర్గా నిలిచారు. మొదటి ప్రయత్నంలో కేవలం మూడు మార్కులు తక్కువ రావడంతో ఆమె కలల ఉద్యోగం చేజారింది.ఆ విఫలత తర్వాత తన సొంతూరు కనపర్తిలో వ్యవసాయం చేస్తూ,రాత్రిళ్లు చదువుకునేవారు.ఆమె కష్టాన్ని గమనించిన తల్లి, నువ్వు నీ లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించి,తనని గోదావరిఖనిలోని వాళ్ల అమ్మమ్మ లక్ష్మి ఇంటికి పంపించారు.అక్కడ కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ,ఆమె పట్టుదలతో చదువుకోవడం ఆపలేదు.కోచింగ్ కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, ప్రభుత్వం అందించిన ఉచిత కోచింగ్ సెంటర్లలో,అలాగే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లో నిర్వహించిన ప్రత్యేక కోచింగ్లో హాజరై,ప్రతిరోజూ 10%-%12 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లారు.అదనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన లైబ్రరీలో గంటల తరబడి చదివారు.తన కలలను సాకారం చేసుకోవడానికి ఆమె పడిన కష్టాలు,చూపిన పట్టుదల చివరకు ఫలించి,రెండో ప్రయత్నంలోనే కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు.ఉద్యోగం ప్రస్తావన:2024 లో పోలీస్ శాఖలో చేరారు, ప్రస్తుతం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా టిమీడియా దినపత్రికతో వారు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు నేను చెప్పేది ఒక్కటే మేము స్త్రీలును ఈ సమాజంలో ఉన్నటువంటి వివక్షతను న్యూనతాభావంగా భావించకుండా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముందుగా మహిళలకు కావలసినది ప్రోత్సాహం.కుటుంబ సభ్యుల నుంచి స్నేహితుల నుండి అన్నివేళలా ఉన్నట్లయితే స్త్రీలు ఎంతటి స్థాయికైనా ఎదిగే గనత సాధించే శక్తి స్త్రీలుకు ఉంటుంది.తొలుత మహిళలకు తెలుసుకోవాల్సింది చాలా ఉందని.చట్టాలపై మహిళా హక్కులపై అవగాహన కలిగి ఉండాలని,తల్లిదండ్రులు ఆడపిల్ల లో ఉన్నటువంటి న్యూనతా భావాన్ని భయాన్ని పోగొట్టి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగే మహిళలుగా ప్రోత్సహించాలి.సమాజంలో కూడా స్త్రీ పురుషుడు అనే వివక్షతతో చూడకుండా అనేక రకాల ఎడ్యుకేట్ చేస్తూ ఉన్నత స్థాయిలో ఉంచాలని కోరుతున్నాను.మహిళలు ముందుకు సాగడానికి ఆత్మవిశ్వాసమే బలం అని తెలిపారు.



## మరో నాలుగు రోజులు వానలు...
### హెచ్చరించిన ఐఎండీ

**టి మీడియా, సెప్టెంబర్, 29, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రాన్ని ఇప్పట్లో వర్షాలు వదిలేలా లేవు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. దాంతో వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభిస్తున్నది. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.గల్ఫ్ ఆఫ్ కాంబే, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు దక్షిణ గుజరాత్ విదర్భ, దక్షిణ ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా, కోస్తాంధ్ర మీదుగా సగుట సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఇక తెలంగాణలో సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మ కొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మే డ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్క డక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. అలాగే, బుధ, గురు వారాల్లోనూ హైదరాబాద్, రంగారెడ్డి సహా ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణశాఖ వివరించింది.



# వామ్మో.. చుక్కలు చూపిస్తున్న ధరలు

**టి మీడియా, సెప్టెంబర్, 29. ఢిల్లీ**
సామాన్యులు, మధ్య తరగతి వాళ్లకే కాదు ఓ మోస్తరు ఆదాయమున్న వారికి కూడా అందకుండా దూసుకెళ్తోంది. మన దేశంలో పెళ్లిళ్లతో పాటు శుభకార్యాల అన్నింటిలోనూ బంగారం కొనుగోలు చేయడం అనేది తప్పనిసరి. ఇలాంటి సమయంలో తులం బంగారం ధర ఏకంగా లక్ష 16 వేలు దాటడంతో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం అనేది కష్టంగా మారింది. బంగారంపై పెట్టుబడులు ఎక్కువ కావడం.. గోల్డ్ రేట్ పెరుగుదలకు కారణమవుతోంది. అయితే రాబోయే రోజుల్లో గోల్డ్ రేటు మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో గోల్డ్ రోజురోజుకుపెరుగుతుండటం.. పసిడి ప్రియులకు ఆందోళన కలిగిస్తోంది.. బంగారం బాటలోనే.. వెండి ధరలు కొనసాగుతున్నాయి.. ఇలా బంగారం, వెండి ధరలు సరికొత్తగా రికార్డులను తిరగరాశాయి.. తాజాగా.. సోమవారం బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి..

**దేశీయంగా బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..**
24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.920 మేర ధర పెరిగి.. రూ.1,16,400 కి చేరింది..
22 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.850 మేర ధర పెరిగి.. రూ.1,06,700 కి చేరింది.
వెండి కిలోపై రూ.1000 మేర ధర పెరిగి.. 1,50,000కి చేరుకుంది.

**తెలుగు రాష్ట్రాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే..**
హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర పది గ్రాములు రూ.1,16,400 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,06,700 ఉంది. కిలో వెండి రూ.1,60,000 లకు చేరుకుంది.
విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,16,400 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,06,700 ఉంది. కిలో వెండి రూ.1,60,000 లకు చేరుకుంది.
భారతదేశంలో బంగారం ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి.. అందుకే ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉంటాయి.



## ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

**టి మీడియా, సెప్టెంబర్, 29, హైదరాబాద్:**
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేక ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పూల పండుగను మహిళలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొని, చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగిసే బతుకమ్మ సాంస్కృతిక సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని చెప్పారు. కష్టాలన్నీ తొలగి, ప్రతి ఇల్లూ సుఖసంతోషాలతో నిండేలా, ప్రకృతిమాత బతుకమ్మ దీవెనలు అందించాలని కేసీఆర్ ప్రార్థించారు.



## గ్రూప్ 2, 3లో సత్తా చాటిన మహిళా కానిస్టేబుల్


**టీ మీడియా,సెప్టెంబర్ 29,కరీంనగర్ క్రైమ్:**
కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ శైలుకిరణ్, తాజాగా విడుదలైన గ్రూప్-2,3 ఫలితాల్లో సత్తా చాటారు.కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆమె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.గ్రూప్-2లో ఎంపిక కావడం తన కల అని తెలిపారు.భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.



## ఆర్టిసి బస్టాండ్‌కు మహర్దశ

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా ,సెప్టెంబరు 29 ,పెబ్బేరు:**
రాష్ట్రవ్యాప్తంగా బస్టాండ్లు ఇన్బస్ డిపోల పునరుద్ధరణ ఆధునీకరణ బలోపేతానికి రూ 108 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ సర్కారు అలాగే పెబ్బేర్ బస్టాండ్ పునరుద్ధరణ పనులు ప్రారంభం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని ప్రొసీడింగ్లు జారీ చేస్తామన్నారు.



## బతుకమ్మ వేడుకలలో బహుమతుల ప్రదానం

**టీ మీడియా, సెప్టెంబర్ 29 ,కామేపల్లి:**
కామేపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు బహుమతుల ప్రధానం అందరికీ ఆదర్శం గా నిలిచిన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు గిఫ్ట్ లంచ్ బాక్సులు తన వంతు చేయూతగా ఇవ్వటం జరిగింది గ్రామంలోని మహిళలు శ్రీను యాదవ్ దాతృత్వం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళలు జాలే శ్రీను యాదవ్ సేవలు అభినందనీయం అని మహిళలు ప్రశంసించారు గ్రామంలో 9 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలతో వైభవంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సుమారు 100మంది మహిళలకు లంచ్ బాక్సులు పంపిణీ చేసిన శ్రీను యాదవ్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు



## 8వ రోజు సరస్వతి మాతగా

**టీ మీడియా, సెప్టెంబరు 29 ,పెబ్బేరు :**
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ మండపాలలో8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శనం చేసుకొని చీరసారే లతో ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించిన మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారిని దర్శనం చేసుకొని పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారికి చీర సారె లతో ఒడి బియ్యం అందించారు ఈ కార్యక్రమంలో భక్తులు యూత్ సభ్యులు పట్టణ వాసులు పాల్గొన్నారు.



## దుర్గమ్మ కు ప్రభుత్వ పట్టు వస్త్రాలు

(మొదటిపేజీ తరువాయి..)

కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి%ొ%రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

**ఘనంగా పుష్కరాల నిర్వహణ**
"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-.. 19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం.
రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదవిజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

## సొంత ఖర్చులతో విధి దిపాలు ఏర్పాటు

**టీ మీడియా, సెప్టెంబరు 29 , పెబ్బేరు :**
చిన్నంబావి మండలం లోని అమ్మాయి పల్లి గ్రామంలో విధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా విషయాన్ని గమనించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రభంజన్ గౌడ్, నరేష్ కుమార్ గౌడ్, మోహన్ రెడ్డి, లు తమ సొంత ఖర్చులతో విధి దీపాలు ఏర్పాటు చేశారు. వారి సొంత ఖర్చులతో విధి దీపాలు ఏర్పాటు చేయడం తో గ్రామ ప్రజలు వారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు గ్రామ యువకులు, తదితరులు, పాల్గొన్నారు.





## ఉత్సాహంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**టి మీడియా, సెప్టెంబర్ 29,పినపాక ప్రతినిధి :**
అశ్వాపురం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మహిళలు ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు.కులాలకు అతీతంగా, పేద ధనిక తారతమ్యం లేకుండా, చిన్న పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే సద్దుల బతుకమ్మను తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి, మల్లె, మొల్ల, మొగలి, సంపెంగ, కలువ, తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్ధంగా గౌరమ్మను పూజిస్తారు. రాగి, ఇత్తడి పళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ చాలా అందంగా బతుకమ్మను పేరుస్తారు. దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు.ఇలా తయారు చేసిన బతుకమ్మను పూజించి, సాయంత్ర సమయంలో ఆడబిడ్డలు అందరూ పట్టు చీరలు ధరించి, అందంగా ముస్తాబై ఒక చోటకు చేరుతారు. బతుకమ్మలను మధ్యలో పెట్టి ఆడి పాడి బతుకమ్మను చివరకు గంగమ్మ చెంతకు చేరుస్తారు. ఆపై గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని మహిళలు అందరూ పంచుకుంటారు. డీజే మోతలతో, బతుకమ్మ పాటలతో గ్రామాలు మారుమోగాయి. బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల్లోని పెద్దలు యువకులు చందాలు వసూలు చేసి డీజే,లైటింగ్ సౌకర్యం కల్పించారు.

# స్పీడ్ పోస్టులో రిజిస్టర్ పోస్టు విలీనం

గుర్తించేందుకు త్వరలోనే 'డిజి పిన్' అందుబాటులోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ సంతోష్ నేత తెలియజేశారు

- **దేశవ్యాప్తంగా ఏకీకృత టారిఫ్**

**టీ మీడియా, సెప్టెంబర్ 29, ఢిల్లీ**

బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న రిజిస్టర్ పోస్టు విధానాన్ని తపాలా శాఖ స్పీడ్ పోస్టులో విలీనం చేసింది. వాల్యూయాడెడ్ సర్వీసుగా స్పీడ్ పోస్టు కిందే ఇది అందుబాటులో ఉంటుంది. అలాగే దేశవ్యాప్తంగా ఏకీకృత టారిఫ్‌ను రూపొందించింది. ఓటీపీ ఆధారిత డెలివరీ అనే కొత్త సర్వీసును తీసుకొచ్చింది. అక్టోబరు ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఇవి అమల్లోకి రానున్నాయి. రిజిస్టర్ పోస్టులో ఎవరి పేరుతో అయితే మనం పంపామో వారికే పోస్టుమన్ ఉత్తరాన్ని ఇచ్చి సంతకం తీసుకుంటారు. ఈ సేవ కోసం నిర్దేశిత టారిఫ్‌కు అదనంగా ఒక్కో ఆర్టికల్‌కు జీఎస్టీ కాకుండా రూ.5 చెల్లించాలి.

స్పీడ్ పోస్టుకు సంబంధించి ఓటీపీ ఆధారిత డెలివరీ అనే కొత్త సర్వీసు అందుబాటులోకి రానుంది. ఇందులో ఉత్తరం డెలివరీ సమయంలో చిరునామాదారు ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ధ్రువీకరించుకున్నాకే పోస్టుమన్ ఉత్తరాన్ని అందజేస్తారు. ఇందుకోసం నిర్దేశిత టారిఫ్ మీద జీఎస్టీ కాకుండా అదనంగా రూ.5 వసూలు చేస్తారు. విద్యార్థులకు స్పీడ్ పోస్టు ధరను పది శాతం తగ్గించింది. కొత్తగా బల్క్ సేవల్ని వినియోగించుకొనే సంస్థలకు 5 శాతం ప్రత్యేక తగ్గింపును ప్రవేశ పెట్టింది.

తపాలా శాఖ కొద్దిరోజుల కిందటే కొత్త ఫీచర్లను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలు నగరాల వరకూ అన్ని పోస్టాఫీసుల్లోను కూడా ఏపీటీపేరుతో కొత్త టెక్నాలజీ అమలులోకి వచ్చింది. సెంటర్ ఆఫ్ ఎక్స్?లెన్స్ ఇన్ పోస్టల్ టెక్నాలజీ సహకారంతో ఏపీటీని అభివృద్ధి రూపొందించారు. దీనినే 'పోస్టల్ 2.0' గా పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ విధానం జులై 22వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలు సులభంగా, వేగంగా అందనున్నాయి. గతంలో హెడ్ పోస్టాఫీసుల్లో మాత్రమే అమల్లో ఉన్న యూపీఐ చెల్లింపులు ఇప్పుడు ప్రతిచోటా అమల్లోకి వచ్చాయి. పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ సేవలు మినహా, మిగితా అన్ని ఇతర చెల్లింపులను యూపీఐ ద్వారా చేయవచ్చు.

**వేగంగా పార్సిళ్లు, రిజిస్టర్ పోస్టులు**

పార్సిళ్లు, రిజిస్టర్ పోస్టులు, డెలివరీ వంటివి కూడా 'ఏపీటీ'తో సులభతరం కానుంది. గతంలో లాగా మధ్యలో ఎటువంటి మరో మజిలీ లేకుండా ఈ విధానంలో బీట్?ల వారీగా వాటి వివరాలు నేరుగా పోస్ట్?మెన్? మొబైల్ నంబర్లకే వెళతాయి. కస్టమర్ల నుంచి డిజిటల్ సంతకం తీసుకుని డెలివరీ చేస్తారు. డెలివరీ సమాచారం ఎప్పటికప్పుడు అప్?డేట్ అవుతుంది.

**డాక్ సేవా' యాప్? ద్వారా బుకింగ్**

స్పీడ్ పోస్టు, పార్సిల్, రిజిస్టర్ పోస్టు, బల్క్ బుకింగ్?లను మనం ఉన్నచోటు నుంచే యాప్ ద్వారా బుక్ చేసుకుని డబ్బు చెల్లించవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య టైం స్లాట్ ఆధారంగా పోస్ట్?మెన్ మన ఇంటి వద్దకే వచ్చి వాటిని తీసుకెళతారు.నామమాత్రపు రుసుము మాత్రమే మన వద్ద నుంచి వసూలు చేస్తారు. లేదంటే బుకింగ్, చెల్లింపులు యాప్?లో పూర్తిచేసి సమీపంలోని పోస్టుఫీసులో ఉత్తరాలు ఇవ్వొచ్చు. దీనివల్ల సమయం కూడా ఆదా అవుతుంది. ఈ యాప్?లో పోస్టల్ శాఖ సేవలన్నీ పొందవచ్చు. సేవల్లో ఏమైనా లోపాలు ఉంటే, దీని ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వీటితో పాటు, చిరునామాలను కచ్చితంగా




## బల ప్రదర్శన వల్ల తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి...)

ఏర్పాటు చేసిన బారికేడ్?లను టీవీకే కార్యకర్తలు తొలగించారు. మరోవైపు విజయ్?ను చూడడానికి చాలా మంది టిన్? పైకప్పుపైకి ఎక్కారు. అది కుప్పకూలడంతో చాలా మంది టీవీకే పార్టీకి సంబంధించిన వారు మరణించారు" అని పోలీసులు ఎఫ్?ఐఆర్?లో పేర్కొన్నారు.

**విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకే కోరింది**

మరోవైపు టీవీకే అధినేత విజయ్ ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడమే కారణమని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తమిళనాడు విద్యుత్తు బోర్డు (టీఎన్?ఈబీ) స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి చెప్పారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27 రాత్రి వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ, టీవీకే నుంచి తమకు లేఖ అందిందని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారని తెలిపారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించినట్లు రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు. మరోవైపు తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. టీవీకే ఏర్పాటు చేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

**రాజకీయ రగడ**

మరోవైపు ఈ కరూర్ తొక్కిసలాట ఘటన తమిళనాట రాజకీయ దుమారాన్ని రేపింది. డీఎంకే, టీవీకే పరస్పరం విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా డీఎంకే కుట్ర వల్లే తొక్కిసలాట జరిగిందని టీవీకే ఆరోపించింది. అందుకే దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని లేదా సీబీఐకు కేసును అప్పగించాలని కోరుతూ మద్రాస్? హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. టీవీకే తరఫు న్యాయవాది అరివళగన్ మాట్లాడుతూ, టీవీకే ప్రజల భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించిందంటూ డీఎంకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు.

**వదంతులు నమ్మొద్దు!**

మరోవైపు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కరూర్ తొక్కిసలాట ఘటనపై ప్రజలు ప్రశాంతంగా ఉండాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. 'ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వాటిని వ్యాప్తి చేయవద్దని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని' కోరారు.

## ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి...)

భస్మాసుర హస్తం అని తేలిపోయిందన్న ఆయన హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని, నగరంలో రోడ్లను కూడా కనీసం నిర్వహించలేకపోతోందని ఆరోపించారు.

**మోరీలు శుభ్రపరిచే పరిస్థితి లేదు**

హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు వేసి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్న నమ్మకం ఉందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయించిన నీరో చక్రవర్తి లాగా ఉన్నారని మండిపడ్డ కేటీఆర్ ఉన్న హైదరాబాద్ నగరాన్ని ఉద్ధరించే పరిస్థితి లేదు కానీ, కొత్త నగరాన్ని కడతానని ఫోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. నగరంలో కనీసం మోరీలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, వీధి దీపాలు వెలిగించే పరిస్థితి లేదని ఆక్షేపించారు. పురపాలక శాఖా మంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఒకప్పుడు తెలుగు వారు దేశంలో ఉన్నారని ఎన్టీఆర్ నిరూపిస్తే, దేశంలో తెలంగాణ వారు ఉన్నారని కేసీఆర్ నిరూపించారని అన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న వరద

- **ఇళ్లల్లోకి చేరిన నీరు**

**టీ మీడియా, సెప్టెంబర్ 29, విజయవాడ బ్యూరో :**



ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు వరద నీటి ఉధృతి క్రమేపీ పెరుగుతోంది. దీంతో బాపట్ల జిల్లా రేపల్లె మండలం వరద ప్రభావిత ప్రాంతం పెనుముడి పల్లెపాలెంలోకి వరద నీరు చేరుతోంది. ఇప్పటికే పలు ఇళ్లల్లోకి వరద నీరు చేరగా నిర్వాసితులను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వరద నీటి ఉద్ధృతితో నది పరివాహ ప్రాంతవాసులు భయాందోళన చెందుతున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ప్రకాశం బ్యారేజ్?కి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలన్నారు. కృష్ణానది కరకట్ట వెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవిన్యూ అధికారులకు, పోలీసులకు ఆదేశించారు. కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. కృష్ణానది పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నదిని గాని, కాలువలు గాని దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. సోషల్ మీడియాలో జరిగే వదంతులను నమ్మవద్దని కోరారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తేల్చిచెప్పారు. కృష్ణా నది వరద ఉధృతికి బాపట్ల జిల్లా పరిధిలోని లంక గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భట్టిప్రోలు మండలాల పరిధిలో వరదనీరు చప్టాలపై నుంచి పారుతున్నాయి. ఫలితంగా స్కూలుకి వెళ్లే పిల్లలు, పనులకు వెళ్లే కూలీలు ఇళ్లలోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**లంక గ్రామాలకు నిలిచిన రాకపోకలు**

బాపట్ల జిల్లా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో కృష్ణానది మధ్యలో లంక గ్రామాలున్నాయి. ప్రకాశం బ్యారేజి నుంచి 3.5లక్షల క్యూసెక్కుల వరద దాటితే కృష్ణానదికి చినరేవుకి మధ్యనున్న లంక గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోతాయి. కృష్ణా నదిలో సహజ సిద్ధంగా ఏర్పడిన నదీపాయ గాజుల్లంక వద్ద చీలి భట్టిప్రోలు మండలం ఓలేరు వద్ద తిరిగి కృష్ణానదిలో కలుస్తుంది. ఈ నదీపాయ దాటేందుకు గ్రామాల మధ్య దశాబ్దాల క్రితం తక్కువ ఎత్తులో నిర్మించిన చప్టాలు ఉన్నాయి. వరద పెరిగితే నీరు చప్టాల పైనుంచి ప్రవహిస్తుంది. కొల్లూరు మండలం దోనేపూడి, భట్టిప్రోలు మండలం పెసర్లంక, ఓలేరు, కోళ్లపాలెం సమీపంలో ఈ చప్టాలు ఉన్నాయి.ఎగువ నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. వరద ఉద్ధృతికి ప్రకాశం బ్యారేజీ నిండుకుండను తలపిస్తోంది. జలాశయానికి 6 లక్షలకు పైగా క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండగా లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

**వరద తగ్గుముఖం పట్టినప్పటికీ**

గోదావరి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద ఉదయం 5 గంటలకు తొమ్మిది లక్షల 57 వేల క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడిచిపెట్టారు ధవళేశ్వరం బ్యారేజ్ ఎగువన వరద తగ్గుముఖం పట్టినప్పటికీ దిగువన కోనసీమలో మాత్రం ఉద్ధృతి కొనసాగుతుంది. కోనసీమలో కనకాయలంక, అయోధ్య లంక , మర్రి మూల కోడేరు లంక, పెదమల్లంక బూరుగులంక, అరిగెల వారి పేట, ఉడుముడి లంక, జి. పెదపూడి లంక, వీరవల్లి పాలెం, అయినవిల్లి లంక, అద్దంకి వారి లంక గ్రామాల ప్రజలు మరపడవల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు.

# ఊరు మొత్తం సౌర వెలుగులు

- **దక్షిణ భారతదేశంలోనే తొలి గ్రామం**
- **నెలలో గ్రామస్థులకు రూ.5 లక్షల ఆదాయం**

**టి మీడియా,సెప్టెబర్ 29, నాగర్‌కర్నూల్ :**



దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా ఆ పల్లె సంపూర్ణ సోలార్ విద్యుత్ కాంతులతో వెలిగిపోనుంది. అదే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూర్ మండలంలో ఉన్న ఈ గ్రామంలోని మొత్తం 514 ఇళ్లు ఉన్నాయి. వీటితోపాటు 11 ప్రభుత్వ భవనాలపై రూ.10.53 కోట్లతో సోలార్? విద్యుత్ ఏర్పాటు పనులను తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీజీరెడ్కో) చేపట్టింది. ఈ పనులు ప్రస్తుతానికి దాదాపుగా పూర్తయ్యాయి.ప్రతి ఇంటిపై 3 కిలోవాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో ఇప్పటికే 480 ఇళ్లపై సోలార్? ప్యానెళ్ల ఏర్పాటు పూర్తయింది. 60 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సౌరవిద్యుత్ పరికరాలను 11 ప్రభుత్వ భవనాల (గ్రామ పంచాయతీ, అంగన్?వాడీ సెంటర్, పాఠశాల)పై బిగించారు.ఇప్పటికే గ్రామంలో ఏర్పాటు చేసిన మొత్తం సోలార్? విద్యుత్ స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం 1,500 కిలోవాట్లకు చేరింది. మట్టిగోడలతో ఉన్న మరో 34 ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణం అవుతున్న నివాసాలు పూర్తయిన వెంటనే, వాటిపైనా సోలార్ ఫలకాలను ఏర్పాటు చేయనున్నారు.ప్రాజెక్టు వ్యయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3.56 కోట్ల రాయితీ మంజూరవుతుంది. ప్రీమియర్ ఎనర్జీస్ కంపెనీ సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్? రెస్పాన్స్?బిలిటీ) కింద రూ.4.09 కోట్లు భరించింది. మిగిలిన మొత్తాన్ని మౌలిక వసతుల అభివృద్ధికి శాఖ అధికారులు ఖర్చు చేశారు.

**ప్రతి ఇంటిపైనా 360 యూనిట్ల ఉత్పత్తి**

కొండారెడ్డిపల్లిలో ప్రతి ఇంటిపైనా నెలకు 360 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ఛైర్మన్, మేనేజింగ్? డైరెక్టర్? ముషారఫ్ తెలిపారు. ఇందులోఇంటవినియోగానికిపోగా, మిగిలిన కరెంటును గ్రిడ్‌కు సరఫరా అయ్యేలా కనెక్ట్? చేసినట్లు వివరించారు. ఈ మేరకు యూనిట్‌కు రూ.5.25 చొప్పున ఇంటి యజమానికి చెల్లించడానికి విద్యుత్ పంపిణీ సంస్థ ఒప్పందం చేసుకున్నట్లు రెడ్కో మేనేజింగ్ డైరెక్టర్? అనిల చెప్పారు. ఈ నెలలో లక్ష యూనిట్లను గ్రిడ్‌కు సరఫరా చేయడంతో రూ.5 లక్షలకు పైగా ఆదాయాన్ని కొండారెడ్డిపల్లి గ్రామస్థులు ఆర్జించినట్లు ఆమె వివరించారు. ఈ ప్రాజెక్టు పనులను మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ఆదివారం పరిశీలించగా వారికి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారాన్ని ముషారఫ్, అనిల వివరించారు.

**రూ.53 కోట్లతో 4 వరుసల రహదారి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన స్వగ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ వెలుగులు అందించి, ప్రతినెలా మిగులు ఆదాయం పొందేలా ప్రణాళిక రూపొందించారని, రాష్ట్రానికే ఈ గ్రామం ఆదర్శంగా నిలువనుందని మహబూబ్?నగర్? జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. సీఎం స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో రూ.95 కోట్లతో చేపట్టిన 18 రకాల అభివృద్ధి పనులు పూర్తికావడంతో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కొండారెడ్డిపల్లి నుంచి పోల్కంపల్లి వరకు రూ.53 కోట్లతో 4 వరుసల రహదారి పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ముగ్గురు అమాత్యులు ఆవిష్కరించారు.

# సింగపూర్‌లో బతుకమ్మ సంబరాలు

(మొదటిపేజీ తరువాయి..)

అతిథులు, ఎన్నారైలు సుమారు 3000 వరకు పాల్గొని బతుకమ్మ ఆడారు. దీనిలో పాల్గొన్న అంతర్జాతీయ శ్రీ కృష్ణ మందిరం (ఐఎస్?కేఎం) సింగపూర్, వై.ఎస్.వి.ఎస్.ఆర్.కృష్ణ (పాస్పోర్ట్ అటాచ్, ఇండియన్ హై కమిషన్, సింగపూర్)లకు టీసీఎస్?ఎస్ సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్?బాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**దాతలకు వ్యక్తిగత సన్మానం**

సింగపూర్?లో నివసిస్తున్న తెలుగు వారందరికీ స్థానికులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గుర్తుచేసుకున్నారు. దశాబ్దానికి పైగా సింగపూర్?లో ఈ పండుగకు విశేష ఆదరణ కలుగజేయడం ద్వారా బతుకమ్మ వైభవాన్ని చాటిచెప్పడం టీసీఎస్?ఎస్ చరిత్రలో నిలిచిపోయిందని సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. టీసీఎస్?ఎస్?తో ప్రేరణ పొంది ఇతర సంస్థలు కూడా బతుకమ్మ నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సంబరాలు విజయవంతంగా జరుగటానికి సహకారం అందించిన దాతలకు పేరు పేరున టీసీఎస్ఎస్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు.

**ప్రత్యేక బహుమతులు**

గత సంవత్సరాలతో పోలిస్తే ఈ ఏడాది ఆడపడుచులు బతుకమ్మలని పోటా పోటీగా చాలా అందంగా అలంకరించి వివిధ రూపాలలో 100 పైగా బతుకమ్మలని పేర్చి తీసుకొచ్చారు. బతుకమ్మని పేర్చి తెచ్చిన ప్రతి ఆడపడుచుని రెడ్ కార్పెట్?పై స్వాగతించి తనిష్క్ జ్యూవెల్లర్స్ వారి బహుమతిని అందించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దాదాపు 11 బతుకమ్మలకు ప్రత్యేక సాంప్రదాయ ఉత్తమ వస్త్రధారణలో ముస్తాబైన ముగ్గురు ఆడపడుచులకు ప్రత్యేక బహుమతులు అందించారు.

**సింగపూర్ బతుకమ్మ ప్రోమో పాట**

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి విడుదల చేసిన సింగపూర్ బతుకమ్మ ప్రోమో పాట "సింగపూర్ చెక్కిలిపై సిరివెన్నెల కురిసేరా పూలకే పూజ చేసే పండుగే మళ్లొచ్చేరా"ను యూట్యూబ్?లో విడుదల చేశారు. వేడుకల్లో టీసీఎస్?ఎస్ ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటోబూత్ కృత్రిమ బతుకమ్మ ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలను సింగపూర్ వేడుకలను సొసైటీ ఫేస్?బుక్, యూట్యూబ్?లో ప్రత్యక్ష ప్రసారం చేశారు.


**కమిటీ ఆధ్వర్యంలో విందు**

బతుకమ్మ పండుగలో పాల్గొన్న అందరికీ కమిటీ ఏర్పాటు చేసిన విందు భోజనంలో పెద్ద ఎత్తున సంతోషంగా పాల్గొని అందరూ భోజనం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేశ్?బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షులు, ప్రాంతీయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి ఎంతో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

# విజయ్ ఇంటికి బాంబ్ బెదిరింపు

- **ముమ్మరంగా తనిఖీల**

**టి మీడియా, సెప్టెంబర్, 29, చెన్నై:**

తమిళనాడులోని కరూర్? తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. మహిళలు, చిన్న పిల్లలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఎలాంటి అవాంఛనీయా ఘటనలు జరగకుండా ఉండేందుకు ఇప్పటికే టీవీకే అధినేత విజయ్ ఇంటి వద్ద అదనపు భద్రతను మోహరించారు. ఈ క్రమంలో విజయ్?కు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు అర్ధరాత్రి విజయ్ ఇంటి వద్దకు వచ్చి తనిఖీ చేపట్టారు.నీలంకరైలోని విజయ్ ఇంటి వద్ద బాంబు అమర్చినట్లు చెన్నై డీపీజీ కార్యలయానికి ఈమెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు బాంబ్ స్క్వాడ్, స్నిఫర్? డాగ్? సాయంతో విజయ్? ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమాస్పద వస్తువులు లభించలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం బాంబు బెదిరింపు మెయిల్ ఎవరూ పంపారు? ఎక్కడి నుంచి ఈ మెయిల్ వచ్చింది అనే అంశాలపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్‌కు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఇప్పటికే విజయ్?కు కేంద్ర ప్రభుత్వం వై కేటగిరీ భద్రతను కల్పించింది. ఈ ఘటన తర్వాత అదనపు భద్రతను ఏర్పాటు చేసింది. ఒక అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్లు, 20 మందికి పైగా పోలీసులు విజయ్ ఇంటి వద్ద మోహరించారు. ఇంటి చుట్టుపక్కల అనుమానాస్పదంగా వచ్చే వారిని కఠినంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.

**41కు పెరిగిన మృతుల సంఖ్య**

శనివారం జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి పెరిగింది. వివిధ ఆస్పత్రుల్లో 60మందికి పైగా చికిత్స పొందుతున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

మరోవైపు తొక్కిసలాట బాధితులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. కరూర్‌లో తొక్కిసలాట జరిగిన ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. దుర్ఘటనపై విచారణకు నియమించిన ఏకసభ్య కమిషన్ ముమ్మరంగా దర్యాప్తు చేస్తోంది. జస్టిస్ అరుణా జగదీశన్ ఇప్పటికే ఘటనాస్థలిని పరిశీలించి, దుర్ఘటనకు సంబంధించి ఆరా తీశారు. ఏకసభ్య కమిషన్ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. ఈ దుర్ఘటనకు ప్రభుత్వే బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు వస్తారనేది అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని, తగినంత భద్రత లేదని ఆరోపిస్తున్నాయి. మరోవైపు పార్టీలోని కీలక నేతలతో విజయ్ సమావేశమయ్యారు. తొక్కిసలాట ఘటనపై చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక తొక్కిసలాట ఘటనకు సంబంధించి నలుగురు టీవీకే నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కూడా దర్యాప్తును ప్రారంభించారు. అందుకోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అయితే దీనిని దర్యాప్తు చేసేందుకు నియమించిన కరూర్ నగర్ డిప్యూటీ సూపరింటెండెంట్ సెల్వరాజ్‌ను అకస్మాత్తుగా బదిలీ చేశారు. కరూర్ పోలీసు అదనపు సూపరింటెండెంట్ ప్రేమ్ ఆనందన్‌ను దర్యాప్తు అధికారిగా నియమించారు. విజయ్? ప్రచార ర్యాలీకి సెల్వరాజ్ అనుమతి ఇచ్చారు. అందువల్లే ప్రేమ్ ఆనందన్?ను నియమించినట్లు అంటున్నారు.